



మంచు తెరలు మేలి ముసుగు, గులాబీల మైమరపు, వినుకులతో ఆడి. స్వచ్ఛంగా మెరుస్తున్న మరువం, లేక చలిగాలికి ఊయల ఊగుతూ సంపెంగలు, పల్చని వెన్నెలతో దాగుడుమూతలు ఆడుతున్న చామంతులు, మల్లెల మంటపం, జాజుల వరమాల, మొగలి పూల్జడ, చెయ్యిచెయ్యి పెనవేసి వలపుల హోమంచుట్టూ ప్రదక్షిణ, పూల జలపాతం కింద సరిగంగ స్నానం కంటిపాప కమ్మని స్వప్న పరిమళం ఘుప్పున గుండెలకి తాకి, ప్లాస్టిక్ పువ్వుల అరిస్టోక్రాట్ అందాలని క్రనెప్పలకి చప్పున అద్దేసి చల్లనిగాలి తగిలిన నల్లని మేఘంలా కరిగిపోయిందా కల.

అమూల్య నిట్టూర్చింది— శిశిరపు వాకిట చిగిర్చిన మల్లెతీగెలా అనుమతి లేకుండా గుండె వనంలో అల్లిబిల్లి పాకే జ్ఞాపకాల తీగలని ఏ వనమాలో పరిమళ రహిత తీగలని నరికేసి సౌరభ స్మృతులని వెదజల్లితే జ్ఞాపకాలని పలకరిస్తే

చివరి గంట పాఠం విని అమూల్య క్లాసు నుండి బయటికి వచ్చింది. అప్పటికే కారిడార్‌లో గుంపులు గుంపులుగా అమ్మాయిలు, అబ్బాయిలు నిలబడి పడుతున్న వర్షాన్ని చూస్తున్నారు.

"అబ్బా! వచ్చావా"

తల తిప్పి చూసింది.

కిరణ్ , గౌతమీ పురంలో టీచర్‌గా పనిచేస్తున్నాడు.

"ఎంతసేపయిందొచ్చి" అడిగిందామె.

"ఐదు నిమిషాలు" అని చేతిలో ఉన్న కార్డు ఆమెకి అందిస్తూ "ఆహ్వాన పత్రం ఎలావుంది' అన్నాడు.

అతని చేతిలో కార్డ్సు దొంతర దొంతర్లగా వుండటం చూసి

"ఇన్నెందుకు" అడిగిందామె.

"ఐదొందలమందిని పిలుస్తున్నాను. అంతా కలిసి వెయ్యికి పైగా రావొచ్చు" అన్నాడతను.

కవర్లోంచి కార్డు తీసి చదివిందామె. రెండోసారి చదువుతున్న తను పొరపాటుగా చదవలేదని నిశ్చయించుకుని "వీళ్లంతా ఎందుకు" తెల్లబోతూ అడిగిందామె.

"మంత్రులు, నటులు లేంది ఏ ఫంక్షనూ నిండుగా వుండదు" అన్నాడతను గొప్ప సమాజ సత్యాన్ని అన్వేషించినట్టు.

"పెళ్లి చేసుకునేది నువ్వు, నేను. మన ఆనందంలో పాలు పంచుకునే మన స్నేహితుల్ని పిలిస్తే చాలదా? ఎందుకొచ్చిన ఆర్భాటమంతా" మెల్లగా అందామె.

"మనం పెళ్లి చేసుకుంటాం అంటే మనవాళ్లు ఒప్పుకోలేదు. వాళ్లు రానంత మాత్రాన మన పెళ్లి ఆగిపోదు. ఇంకా బ్రహ్మానందంగా జరుగుతుంది. నేనంటే ఏమనుకుంటున్నాడు మీ నాన్న. నే తల్చుకోవాలే గానీ మంత్రులు, నటులు ఎవరినైనా పెళ్లికి పిలిపించగలను" గర్వంగా చెప్పాడత




ను.

అతని పదదాని కాదనటం ఇష్టంలేక "ఇంకెప్పుడూ ఇలా పంతాలకిపోయి మన ఆనందాన్ని పబ్లిక్ న్యూస్ చెయ్యకు" స్పష్టంగా చెప్పిందామె.

★ ★ ★

కాగితం పూల మండపం — ఇనుప కుర్చీలు— ప్లాస్టిక్ పువ్వుల్లా ఆశయాల సోకాల్డ్ పెద్దలు— మంత్రులు సరిగ్గా రాని పురోహితుడు నిర్వహించే వివాహంలా తెచ్చి పెట్టుకున్న ఆదర్శాలు వల్లివేసే రక రకాల వేత్తలు— అమూల్యకి చిత్రంగా, చిత్ర విచిత్రంగా వుంది కిరణ్ ప్రవర్తన.

"ఇంత ఆర్భాటంగా, ఇంత గందరగోళం గా పెళ్లిచేసుకోవాలా" అనుకుందామె.

"కులాంతర వివాహం చేసుకున్న ఈ దంపతులకి ప్రభుత్వం తరపున పారితోషికం" అంటూ ప్రకటన చేసిన మంత్రికి 'థాంక్స్ 'చెప్పాడు కిరణ్.

"ఎలా జరిగింది మన పెళ్లి" అందరూ వెళ్లిపోయాక అమూల్యని అడిగాడు కిరణ్.

ఆమె చిరునవ్వు నవ్వింది. అనురాగపు వెన్నెలపై ఆదర్శపు చీకటి చారిక జారినట్టు.

★ ★ ★

నల్లనల్లని కొండల నడుమ పచ్చపచ్చని పైరులు. దక్షిణంగా గోదారి పాయ, ఎటు చూసినా కువకువలాడే గువ్వలు, అడుగడుక్కీ రంగు రంగు పువ్వులు గుత్తులు గుత్తులుగా పెద్ద పెద్ద కళ్ళ ఎటు నిలవాలో తెలియక చుట్టూ అలవోకగా కదుల్తున్నాయి.

"ఇదే ఇల్లు"చెప్పాడు కిరణ్.

బండిలోంచి కిందికి దూకిందామె.

తాటాకులు వేసిన కప్పు. వెదురు తడికల్తో ఫెన్సింగ్, ఫెన్సింగ్‌పై పాకిన ప్రౌఢలా స్నిగ్ధంగా నవ్వుతూ పున్నాగపూలు, నీరెండలో తళతళలాడుతూ కన్నె కలల్లా గుల్‌మోహర్ రేకులు, కొంటెగా కన్నుగీటే మాధవీలత. ఆరిందలా తేరిపారి చూస్తూ నందివర్ధనం, గులాబీలు ముగ్ధంగా గ్రీట్ చేస్తే, జాజులు ఆప్యాయంగా పల్కరించాయి. మందారం హుందాగా ఆహ్వానిచ్చింది. పొగడ పూలు హారతిచ్చాయ్. 'ఎన్ని పూలో' ఆశ్చర్యానందాలతో అందామె.

"పెరట్లో కూడా చాలావున్నాయ్" అన్నాడతను.

ఇద్దరూ ఇంట్లోకి వచ్చారు.

కొత్త జీవితానికి ప్రారంభోత్సవం చేశారు.

తన మెడ చుట్టూ చేతులు వేసి ప్రశాంతంగా నిద్రపోతున్న ఆమెని చూస్తుంటే కిరణ్ మనసులో కల్లోలం. అందర్నీ కాదని, అన్ని ఐశ్వర్యాలు వొదులుకుని తనతో కలిసి బతకడానికి వచ్చిన ఈ అమ్మాయికి తనేం ఇవ్వగలుతున్నాడు. ప్రేమ ఒక్కటే సుఖంగా బ్రతకడానికి సరిపోతుందా? ఆమెకి మెలుకువ వచ్చింది. తనవైపే చూస్తున్న అతడిని చూసి నవ్వి 'ఒక్కడివే ఏం వూహించుకుంటున్నావ్? నన్ను లేపకపోయావా" అందామె.

అతడామె నుదుటిపై చెల్లా చెదురుగా పడివున్న ముంగర్లని వెనక్కి చేత్తో నెడుతూ "నువ్వు సంతోషంగా ఉన్నావా" అడిగాడు.

కమిలిన అతడి మెడవైపు చూస్తూ "నీ మెడ చూస్తుంటే తెలియటంలేదా" కొంటెగా అందామె.

"మనకేం లేవుగా" బోసిగావున్న ఇంటిని చూస్తూ అన్నాడతను.

ఉదయపు గాలితో తేలివచ్చి"గుడ్‌మార్నింగ్" చెప్తున్న జాజిపరిమళాన్ని గుండెల నిండా నింపుకుని 'ఏం లేవు? సూర్యోదయం కంటే ముందులేచి సూర్యుడికి స్వాగతం చెపుతున్నాం. పువ్వుల్ని పల్కరిస్తాం. పిట్టలతో కబుర్లు చెబుతున్నాం. నువ్వు బియ్యం ఏరిస్తావు. నే కూరలు తరుగుతుంటే చదువుకునే రోజుల్లో రూమ్మేట్స్‌తో నీ స్వయంపాకం అనుభవాలని వివరిస్తావ్. నువ్వు స్కూలుకి వెళతావ్. నేను నీ బట్టలు వుతుకుతూ "బొత్తిగా చిన్నపిల్లాడిలా మాపుకుంటాడు"ప్రేమగా విసుక్కుంటాను. చుట్టు పక్కల ఆడవాళ్లకి కుట్లు, అల్లికలు, చదువు చెపుతాను. నువ్వొస్తావు. ఉప్పు ఎక్కువైనా, కారం తక్కువైనా, చప్పగా



పుట్టిన విశాఖలో సముద్రమన్నా,
పెరిగిన రాజమహేంద్రిలో గౌతమీ తీరమన్నా
బోలెడంత ఇష్టం.

ప్రశాంత గోదావరీ తీరాన జాజిపొదరింట పసిపాపల నవ్వుల కేరింతలు వింటూ, మంచు కోకిలతో అవనిపై హరివిల్లు వంపులో పూల జల పొడవు పరిమళాన్ని ఆస్వాదించాలని కలలుకంటూ ఉండాలనే ఆకాంక్ష. అందరికీ ఇలా శుభాకాంక్షలు తెలిపే అవకాశం రావడం ఆనందంగా ఉంది.

—కుప్పిలి పద్మ

వున్నా, తీయగా ఉన్నా బహుచక్కని వంటకాలని లొట్టలేసుకుంటూ భోజనాలు కానిస్తాం.

నువ్వు తిరిగి స్కూల్‌కి వెళతావు. నువ్వు సాయంత్రం రాగానే టీ తాగుతాం. మొక్కలకి నీళ్లు పోస్తాం.

స్కూల్ పిల్లల అల్లరి, ఆడాళ్ల కష్టసుఖాలు, చాదస్తాలు, ఆప్యాయతలు గోదారొడ్డుకి షికారెళుతూ ఒకరినొకరం చెప్పుకుంటాం. కవిత్వం, కథలు, నవలలు చర్చిస్తాం. నువ్వేమో ఈనాటి కవిత్వంలో అస్పష్టత లేదంటావ్.

ఉంది అంటాను. ఇంటికొస్తాం. భోజనం చేస్తాం. ఆ తర్వాత వూహూ "సెన్సార్ సీరియస్‌గా చెప్పిందామె.

''రోజూ ఇదే జీవితం అన్పించట్లేదా'' అడిగాడతను.

''నాకీ జీవితం హాయిగా వుంది . నీకు బాగులేదా'' అతని చెవి మెలిపెడుతూ అడిగిందామె.

అతను జవాబు చెప్పకుండా మెదడులో కదిలే ఆలోచనలను ఎలా ఆచరణలో పెట్టాలా అని యోచిస్తున్నాడు.

★ ★ ★

''మధ్యాహ్నం ఇంటికి రాను. బాక్స్‌లో టిఫిన్ పెట్టు'' అవి వినిపిస్తే కొబ్బరి చిప్పలో నీళ్లు పోసి, వాకిటవాలే గువ్వలు, పావురాలు కోసం గింజలు చల్లుతున్న అమూల్య తలతిప్పి కిరణ్‌ని విచిత్రంగా చూస్తూ ఏం అంది.

''షావుకారు కొట్లో ఎకౌంట్స్ రాయడానికి ఒప్పుకున్నాను. సాయంత్రం కూడా ఆలశ్యం అవుతుంది"అన్నాడతను.

''ఎందుకంత ప్రయాస. ఇప్పుడొస్తుంది మనకి సరిపోతుందిగా'' అందామె.

మన సంపాదన నెస్సెసిటీస్‌కి మాత్రం సరిపోతుంది. మినిమమ్ కంఫర్ట్స్‌ని పొందాలంటే సంపాదించడం చాలా అవసరం అన్నాడతను.

''కంఫర్ట్స్ అంటే'' రిలాక్స్‌డ్‌గా గోడకి చేరబడి కూర్చుంటూ అడిగిందామె.

''మిక్సీ, ఫోంబెడ్, కుక్కర్ ఇలాంటివే'' అన్నాడతను.

''అవేం నేను అడగలేదే''

''నువ్వేం అడగలేదు. కాని అవి నీకు అందించడం నా కనీస బాధ్యత. నన్ను పెళ్లి చేసుకున్నందుకు జీవితాంతం నువ్విలా కష్టపడటం నాకిష్టంలేదు'' అన్నాడతను.

''నువ్విలా ఆలోచించి సంపాదించడం మొదలుపెడితే నేను నిన్ను చాలా మిస్ అవుతానేమో"దిగులుగా అందామె.

''కొన్నాళ్లేగా. నీకేం చెయ్యలేకపోతున్నాననే బాధ నాలో కాస్త అయినా తగ్గాలంటే నేనిలా సంపాదించాల్సిందే స్పష్టంగా చెప్పాడతను.

జూకామల్లె అతడిని చూసి జాలిగా నవ్వింది.

★ ★ ★

నెలవంక గోదారిపై వెన్నెలని చూసుకునే వేళ ఒంటరిగా ఆలయం అరుగుపై కూర్చుని ఆలోచిస్తున్నాడు.

పడుకునే సమయంలో తప్పా మిగిలిన టైమ్ అంతా సంపాదించడానికే వినియోగిస్తున్నాడు. కాని చేతికొచ్చే నిత్య మల్లెపూవులా స్వల్పం. ప్రతిక్షణం కష్టపడి పైసాపైసా కూడబెట్టి భవంతులు నిర్మించడానికి జీవితం ఇండియన్ మూవీ కాదు. తెలుగు నవల అసలే కాదు.

ఆకాశంలో చమక్‌మని మెరుపు మెరిసినట్టు అతని మెదడులో ఆలోచన మెరిసింది.

అతడు ఉత్సాహంగా ఇంటికొచ్చాడు.

''ఊరెళ్లుతున్నాను'' అమూల్యకి చెప్పి బయలుదేరాడు. ఏ వూరు? ఎందుకు? లాంటి ప్రశ్నలకి తావీయకుండా.

పచ్చని చిలుక ఎర్రని నోటితో పండిన జాంకాయని కొరుకుతుంటే విప్పారిన నేత్రాలతో చూస్తున్న అమూల్య తడిక చప్పుడికి తల తిప్పి చూసింది.

వెలిగిపోతున్న కళ్లతో కిరణ్.

ఆతృతగా అతని దగ్గరకొచ్చి చెవి మెలిపెడుతూ "అబ్బా! ఇన్ని రోజులా'' అందామె.

''పనోయ్'' నవ్వుతూ చెప్పాడతను.

''ఏం పని''

''మీ ఇంటికి వెళ్లాను. మీ నాన్నమ్మ నీకిమ్మంది''ఓ డబ్బా అందించాడు.

"మా ఇంటికా"అంటూ డబ్బా అందుకోలేదు.

''ఆ సున్నుండలు. ఇంట్లో అంతా బాగున్నారు'' అన్నాడతను.

''అసలెందుకు వెళ్లావ్'' అడిగిందామె.

''ఎన్నాళ్లిలా ఒకరి ముఖం ఒకరు చూసుకోకుండా. అందుకే నేనెళ్లి"నాకు మీరంటే ఏమాత్రం కోపంలేదు ఆ విషయంలో మీకు నమ్మకం కుదరాలిగా. అందుకే మీరు మీ మ్మాయికి ఏమైనా ఇవ్వదల్చుకుంటే ఇవ్వండి'' అన్నాను. పసుపు కుంకుమల కింద మీ నాన్నమ్మ నీకివ్వాలనుకున్న నగలు ఇచ్చింది. అమ్మేశాను: మీ నాన్న స్కూటర్ కొనుక్కోమని డబ్బు ఇచ్చాడు. వాటితో ఇప్పుడు వ్యాపారం మొదలుపెడతాను. అమెరికాని కొంటానన్నంత ఆనందంగా చెప్పాడతను.

వడగాలికి కమిలిన మల్లెపువ్వులా ఆమె కళ్లు కాంతి హీనమయ్యాయి."ఇంటికి వెళ్లి డబ్బు అడగడానికి సిగ్గెయ్యలేదు'' చప్పున అందామె.

''సిగ్గు పడాల్సిందేముంది? మనకి రావల్సినవి తీసుకొచ్చాను'' బ్రతుకు హక్కుని నిష్పంకోచంగా చెప్పాడతను. ఆమె మాటలు రానట్టు మౌనంగా వుండిపోయింది.

★ ★ ★

రెండు నెలలు గడిచాయ్.

పువ్వులపై గిర్ గిర్‌న తిరుగుతున్న సీతాకోక చిలుకల్ని అమూల్య చూస్తూ కాగితం మీద గీస్తోంది.

వాకిట్లోనుండి పిలుపు వినిపిస్తే గియ్యటం ఆపి వెళ్లింది.

''సార్ ఉన్నారా'' అపరిచిత వ్యక్తి.

''లేరు''

''ఎప్పుడొస్తారు అడిగాడతను.''

''తెలియదండి''.

''ఎక్కడికి వెళ్లారు''

''తెలియదండి''

''మా అబ్బాయికి ఎక్కువ మార్కులు వేయిస్తానంటే ఐదొందలిచ్చాను. మరో ఐదొందలు కావాలన్నారు. నే వూరెళుతున్నాను. తిరిగి రావడానికి ఆలశ్యం అవుతుంది. ఇవి కాస్త

**మత్తు**

ఇద్దరు నర్సులు మాట్లాడుకుంటున్నారు.

మన డాక్టర్ పచ్చి త్రాగుబోతు అని ఇప్పుడే తెలిసిందే.

'ఎలా'.

''ఆపరేషన్ చేసేముందు పేషెంటుకు మత్తుమందుకు బదులుగా విస్కీ త్రాగించాడు''.

సి.శ్రీనివాసమూర్తి
హిందూపురం

ఆయనకి ఇవ్వమ్మా'' అన్నాడతను.

ఆమె బిత్తర పోయింది.

"నాకీ విషయాలు తెలియవ్. తనతోనే మాట్లాడండి"అందామె. అతను వెళ్లిన అరగంటకి కిరణ్ వచ్చాడు.

పట్టు చీర, రాళ్లగాజులు తీసుకొచ్చాడు.

''ఎలా ఉన్నాయ్''అడిగాడతను.

ఆమె అతని దిగజారుడుతనం అతి దగ్గరగా వినటంవలన జీవితవిధానం గురించి పతమతమవుతుంది.

ఆమె ఆనందం వేరు. ఆమె జీవితం గురించి కన్న కలలువేరు. అచ్చం తన కలలకి, వూహాలకి దగ్గరగా వున్నాయి అనిపించి అతని వలపు లేఖల్ని గుండెల నిండా నింపుకుని వివాహం చేసుకుంది.

కాని ఇప్పుడిలా ఒక్కొకలా పగటి కలలా పకపకా నవ్వుతుంటే నిస్తేజంగా నిలబడిపోయింది.

అతడు ఆమెని గమనించలేదు. అతని హడావుడి అతనిది.

''లాయర్ దగ్గరికి వెళ్లాలి. త్వరగా వడ్డించేయి'' అన్నాడతను.

''ఎందుకు''

''ఆస్తికోసం కేస్ పెడుతున్నాను''

''ఎవరిపై'' ఆశ్చర్యంగా అడిగిందామె.

''నాన్నపై''

ఆమె వులిక్కిపడిది.

కన్నతండ్రిపై ఆస్తి కోసం దావా వెయ్యడం వినడం కొత్తకాదు. కాని ఆ మాటలు ఇతని నోటి నుండి రావడం ఆశ్చర్యంగా ఉందామెకి.

మనిషికీ మనిషికీ మధ్య ఉండాల్సింది ఆప్యాయతానురాగాలే తప్ప, హక్కులు అధికారాలు కాదు అంటూ కాలేజీ వక్తృపోటీలో మానవ సంబంధాలపై అద్భుతంగా మాట్లాడిన ఆనాటి కిరణేనా ఈ కిరణ్.

ఆమెకి వాదించాలో, నిరాదరించాలో తెలియలేదు.

''ఈ డబ్బంతా ఏం చేస్తావ్'' అడిగిందామె.

''వ్యాపారంలో పెడతాను''

''కంఫర్ట్స్ అంటూ నువ్విచ్చిన లిస్టులో ప్రతీదీ మనింట్లోఉందిప్పుడు. ఇంకా ఎందుకింత కష్టపడతావ్'' అడిగిందామె.

అన్నీ ఎక్కడున్నాయ్. ఫ్రిజ్, విసిఆర్, ఏర్.. అంటూ లిస్టు చదువుతున్న అతడికి అడ్డొచ్చి ''అదేంటి, ఆనాడు నువ్వు చెప్పిన లిస్టులో ఇవేంలేవుగా'' అందామె.

"ఆరోజు లేవ్. కాని ఫ్రిజ్ వుంటే చాలా ఆదా. విసిఆర్ వుంటే బోల్డంత కాలక్షేపం" అన్నాడతను.

సంపాదించడం నీ అలవాటైనా, లేక నీకు గొప్ప ఆనందాన్నిచ్చినా నువ్విలా ప్రతిక్షణం కష్టపడటానికి నేనేం అడ్డు చెప్పేదాన్ని కాదు.

నన్నేదో సంతోష పెట్టాలనో, ఉద్దరించాలనో నువ్విలా చేస్తున్నానంటావ్. కానీ నువ్వో విషయం గమనించడంలేదు. మనం కలిపి భోజనం చేసి ఎన్నాళ్లయింది? గోదావరి రోడ్డువైపు వెళ్లి ఎంతకాలం అయింది. నిద్రపోయేటప్పుడు కూడా నువ్వు ఎలా సంపాదించాలనే కలలు కంటున్నావ్. నాకేవేం వద్దు. నువ్వు కావాలి. నీ సామీప్యం కావాలి'' మెల్లగా అందామె.

ఇంతకాలం ఆగావ్ ఇంకొంత కాలం ఓపిక పట్టు. మిగిలినవి అమర్చుకుందాం ఓదారుస్తున్నట్లుగా అన్నాడతను.

ఆమె పేలవంగా నవ్వి ''ఒక నాటి కంఫర్ట్స్ ఈరోజు నెస్సెసిటీస్ అయ్యాయి. ఆనాటి లగ్జరీస్ ఈరోజు కంఫర్ట్స్ అయ్యాయి. ఎన్నాళ్లైనా ఇదే సైకిల్''అందామె.

మన కోసం కాకపోయినా పిల్లల కోసమైనా సంపాదించాలిగా. అందరి పిల్లలకీ ఆస్తి అంతస్థు ఉంటుంది. మన పిల్లలు మన అక్క చెల్లెళ్లు, అన్నతమ్ముల బిడ్డల దగ్గర తక్కువగా ఉండకూడదు అన్నాడతను.

ఆమె ఆశ్చర్యపోయింది.

## క్లేశములు

ఆఫీసుకెళ్తున్న భర్తకి ఓ సీసా అందించింది భార్య.

''ఇదేమిటి?''

''తలవెంట్రుకలు రాలిపోకుండా నూనె'' సమాధానమిచ్చింది భార్య.

''ఇది నాకెందుకు'' ఆశ్చర్యపోయాడు భర్త.

ఇది మీక్కాదు. మీ సెక్రటరీకి. మీ షర్టుకి పట్టుకున్న వెంట్రుకల్ని వదల్చలేక ఛస్తున్నాను విసురుగా వెళ్ళిపోయింది భార్య.

గొల్లపూడి శైలజ
హైదరాబాద్

ఇతనెప్పుడు తృప్తిగా జీవిస్తాడు?

''మీరు సంతోషంగా ఉన్నారాండి'' అడిగిందామె.

''ఏం సంతోషం? ఓ ఇల్లు కట్టుకోవాలి, ఏంటో ఎంత కష్టపడినా పెద్దగా డబ్బులు చేతుల్లోకి రావడంలేదు'' అన్నాడతను.

ఏం చెప్పి ఎలా చెప్పి ఇతని ఆలోచనల్లో మార్పు తీసుకురావాలి?

లగ్జరీస్, కంఫర్ట్స్ జీవితానందానికి సోపానం కావని ఎలా చెబితే ఇతనికి అర్థం అవుతుంది.

ఈనాడే ఇంట్లో అన్ని ఉన్నాయి ఆనాటి నవ్వుల పూల జలపాతం తప్ప.

''కిరణ్! సరే అలా కష్టపడి సంపాదించి ఇల్లే కట్టుకుంటావో, కారే కొంటావో నీ ఇష్టం. పడుకునే టైమ్ తప్ప మిగిలిన సమయమంతా కష్టపడుతున్నావ్. అలా వద్దు. ఇంట్లో వాళ్లతో గడపటానికి కాస్త తీరుబడి చేసుకో. నైతికంగా రోజురోజుకి దిగజారిపోతున్నావ్. మానసిక పతనం ఏదో ఓ రోజు ఆత్మని దహించివేస్తుంది. అప్పుడే పశ్చాత్తాపాలు, దానధర్మాలు ఆ అగ్నిని చల్లార్చలేవ్. శాంతంగా ప్రశాంతంగా, తృప్తిగా సంతృప్తిగా జీవించటంలానే మానవత్వం వుంది'' గంగా ప్రవాహంలా మృదు గంభీర్యంగా చెప్పిందామె.

అతని మొహం ఎర్రబడింది.

అతనికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నువ్విలా డబ్బు సంపాదిస్తే నేనంటే ఎంత ప్రేమండి. చాలా కష్టపడుతున్నారు అంటూ దగ్గరకి తీసుకుని నీ ప్రతిచర్యని ఆమోదిస్తాననుకుంటున్నావేమో. మనసున్న నిజమైన జీవితం గడపాలని అందర్నీకాదని, అన్నీ తిరస్కరించి వచ్చాము. ప్రతిక్షణం నువ్వు మారుతావని నిరీక్షిస్తూ కూర్చునే సహనం నాకులేదు. ఆలోచించుకో స్పష్టంగా చెప్పిందామె.

మందారాలు ముకులించుకున్నాయ్.

''సంపాదించే ప్రతి మగవాడికి ఆడది ఇలానే నీతులు చెప్తుందిలే'' అనుకున్నాడు కిరణ్.

చంద్రకాంతలు విచ్చుకున్నాయ్.

గులాబీల మైమరపు, మెరిసే మరువం, వూయలలోనే సంపెంగలు, ఆడే చామంతులు, పాడే పున్నాగపూల సాక్షిగా ఆమె మానవత్వపు జలపాతపు పరిమళ జలంలో పునీతమై, శాంతి తృప్తి కన్నులై విశాల విశ్వంలోకి చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో పయనమయింది.